# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

కాగజ్‌నగర్, నవంబర్ 4, ప్రభాతవార్త



కిమ్స్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది. సంస్థ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, డా. కొత్తపల్లి అనిత మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ శిబిరానికి 26 మంది హాజరయ్యారు. వారిలో 9 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు అధైర్యపడవద్దని సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపడతామని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహించనున్నట్లు చెప్పారు.


ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 5, నవంబర్ 2025


# దీపం.. దైవస్వరూపం..

- నేడు కార్తీక పౌర్ణమి
- ముస్తాబైన ఆలయాలు
- దీపారాధనకు ఏర్పాట్లు చేసుకుంటున్న మహిళలు

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త

*దేవుడి ముందు దీపాన్ని వెలిగించడంలో మన పూర్వీకులు వేదాంత విషయాలను చెబుతుంటారు. ప్రమిదలోని వత్తిని శరీరంగా, జ్వాలను ప్రాణంగా, నూనెను కర్మఫలంగా చెబుతారు. కర్మఫలం అనే నూనె ఉన్నంత వరకు వత్తి అనే శరీరంలో జ్వాల అనే ప్రాణం ఉంటుందని బోధిస్తుంటారు. అన్ని మతాల్లోనూ దీపంలో భగవత్ స్వరూపం ఇమిడి ఉంటుందంటారు. అంతటి పవిత్రమైన దీపం ప్రాముఖ్యతను తెలియచెప్పే కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని బుధవారం ప్రజలందరూ దీప తోరణోత్సవంగా నిర్వహిస్తారు.*



2లో..



# మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

✳ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 04, ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో మిగతా 2లో..

# కాగజ్‌నగర్ అటవీప్రాంతంలో పులి సంచారం

## భయాందోళనలో ప్రజలు



కాగజ్‌నగర్, నవంబర్ 4, ప్రభాతవార్త

కొమురం భీమ్ జిల్లా కాగజ్‌నగర్ మండల పరిధిలోని అంకుసాపూర్, గుండి, రేకులగూడ, అటవీప్రాంతంలో పులి సంచారం కలకలం రేపింది. పశువులను మేపేందుకు అడవిలోకి వెళ్లిన కాపరులు పులిని ప్రత్యక్షంగా గమనించడంతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే వారు గ్రామానికి చేరుకుని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పులి అడుగుజాడలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్లు నిర్ధారించడంతో సిబ్బంది కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేసి పగడ్బందీ పర్యవేక్షణ ప్రారంభించారు. వంజిరి గ్రామంలో అటవీ మరియు పంచాయతీ అధికారులు డప్పు చాటింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు అటవీ సంరక్షణ, పశువుల సంచారం నియంత్రణ, అటవీ చట్టాల గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో పశువులను అడవిలోకి వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ వనరులను కాపాడాలని సూచించారు, అటవీశాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు జాగ్రత్త సూచనలు జారీ చేశారు. అటవీప్రాంతాలకు వెళ్లవద్దని, పశువులను గుంపులుగా మిగతా 2లో..





# ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

✳ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలు బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, మిగతా 2లో..

కనపరిచి బహుమతులను అందుకొని మీ ఏరియాలకు మంచి పేరు తేవాలని అలాగే గెలుపొందిన వారు కోల్ ఇండియాలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మన సింగరేణి సంస్థకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్ సీనియర్, పిఓ ఏరియాల క్రీడల సూపర్వైజర్లు డి.జాన్ వెస్లీ, సి.హెచ్ అశోక్, ఎం.నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్. రమేష్, మందమర్రి ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ మరియు అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 06
ఫొటో రైటప్: 06ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
రాష్ట్రస్థాయి పరుగు పందాల పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు
బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ నుంచి అండర్ 19 ఎస్జిఎఫ్ పరుగు పందాల పోటీలకు రాష్ట్రస్థాయి 8 మంది విద్యార్థులు ఎంపీకవడం పట్ల ప్రిన్సిపాల్ ఆకిడి విజయ్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించి క్రీడా భవిష్యత్తును ఎంచుకోవాలని అదేవిధంగా సిఓఈ లో చదువుతోపాటు ఆటలలో జాతీయ అంతర్జాతీయ పథకాలు సాధించాలన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులు బి. వినయ్, ఎం. హర్షిత్, సిహెచ్. అరవింద్, బీ. రాకేష్, రాజేష్, ఆర్. మణికంఠ, ఐ నిత్యానంద్, ప్రణవ్ మీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఉమ్మడి అదిలాబాద్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 కార్యదర్శి డి. బాబు రావు విద్యార్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్ సాధించాలని సూచించారు. డిఐఈఓ అంజయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, సీనియర్ ఉపాధ్యాయులు కొండల రావు, దశరథం, ఎన్ఎస్ వర్మ, ఆకుదారి రాజేష్, శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్ ముచ్చకుర్తి, రాజశేఖర్ పాల్గొని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐటెం నెం: 07
ఫొటో రైటప్: 07ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
బెల్లంపల్లి కొత్త బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి
బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి
ఏంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్
బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త
బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంసిపియు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి కాంటవరకు రోడ్డు వెడల్పు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేయడం జరుగుతుందని బస్టాండ్ వచ్చే ప్రజలు, నీటి సౌకర్యం లేక, మూత్రశాలలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని, అదేవిధంగా బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు లేక, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరడం జరిగింది. కొత్త బస్టాండ్ లోని పలు సమస్యలు తీర్చనిలేని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 08
ఫొటో రైటప్: 08ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ పౌరుడి బాధ్యత
రోడ్డు భద్రతపై వార్డు కమిటీ ఏర్పాటు, అవగాహన సదస్సు నిర్వహించిన బెల్లంపల్లి పోలీస్
బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త
బెల్లంపల్లి పట్టణంలోని పట్టణ సిఐ కే. శ్రీనివాసరావు రోడ్డు భద్రతపై వార్డ్ కమిటీ ఏర్పాటు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత, దీనిని నివారించడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలు, సలహాలు అందజేశారు. వాహనదారుడు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని, అది క్షమించరాని నేరం అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలన్నారు.త్రిబుల్ రైడింగ్ కూడా రోడ్డు ప్రమాదాలకు కారణం అని సూచిస్తూ వాహనదారుడు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన కాగితాలను కలిగి ఉండాలని మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ వాటిలో ఎక్కువగా యువత అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, మత్తు పదార్థాలను సేవించి రోడ్డు ప్రమాదాల కారణమవుతున్నారని వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడకూడదని, అలా చేయడంవల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు పాఠశాల వద్ద, ఆస్పత్రిలో వద్ద మరియు జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో హారన్ ను ఉపయోగిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. రోడ్డు మలుపుల వద్ద, జంక్షన్ల వద్ద స్పీడ్ తగ్గించుకొని వెళ్లాలన్నారు. పోలీసు వారు వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేది రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని దీనిని ప్రజలు అర్థం చేసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. తదుపరి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రసంగిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. వాహనదారులు ఎప్పుడు కూడా నిరక్ష్యంల్ల చేయకుండా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానివల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని మరియు కుటుంబాలు రోడ్డున పడి అనాథలు కావకుండా ప్రజలందరూ అప్రమత్తం త్తంగా ఉంటూ పోలీసు వారికి సహకరిస్తూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కే శ్రీనివాసరావు స్వయంగా రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, వన్ టౌన్ సిఐ కె. శ్రీనివాస రావు, పోలీసు సిబ్బంది మరియు బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు మరియు ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు, ప్రజలు, యువకులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

ఐటెం నెం: 09
ఫొటో రైటప్: 09ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
టేకుమట్ల, ఎల్కంటి గ్రామాలలో యాప్ ఇన్స్‌పెక్షన్
ఎంపిఓ బాపు రావు
జైపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త
మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మంగళవారం మండలంలోని టేకుమట్ల, ఎల్కంటి గ్రామ పంచాయతీలను సందర్శించి యాప్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే సమయంలో గ్రామ పంచాయతీ ట్రాక్టరుకు గన్ని సంచులను వేర్వేరుగా అమర్చి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. కంపోస్టు షెడ్ వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈనెల 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిష్టర్లు మెయింటెన్ చేయాలని, వాటిని అప్డేట్ చేసి ఉంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ వెంటనే రెన్యువల్ చేయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు వెంటనే రిప్లై సమర్పించి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న ఫైనాన్షియల్ నాన్ ఫైనాన్సియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలన్నారు. పంచాయతి కార్యదర్శులు ప్రతీ రోజు ఉదయం విధులకు హాజరై 9:00 లోపు పీ.ఎస్ ఆప్ లో అటెండెన్స్ డీఎస్ఆర్ నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు వెంటనే ఇన్సూరెన్స్ పాలసీ చేయించి అ సమాచారమును తెలియజేయాలని సూచించారు. పర్యటనలో ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటెం నెం: 04
ఫొటో రైటప్: 04ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి
మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
నస్పూర్, నవంబర్ 04, ప్రభాతవార్త
రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈఓ శ్రీనివాస్‌తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 10
ఫొటో రైటప్: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో కుమారస్వామి 10ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలి
వేమనపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త
గ్రామాలను స్వచ్ఛందంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఎంపిడివో కుమారస్వామి అన్నారు. మండలంలోని కేతనపల్లి, ముల్కలపేట గ్రామపంచాయతీలను మంగళవారం సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వివరాలు, మధ్యాహ్నం భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నర్సరీ సందర్శించి త్వరితగతిన పనులను చేపట్టి సీడ్ డబ్లింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో స్వచ్ఛమైన త్రాగు నీటిని సరఫరా చేయాలని సూచించారు. అనంతరం వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. వారితో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి డ్రైడే నిర్వహించాలని గ్రామాల్లో దోమలు ఉన్నట్లయితే యాంటీ లార్వెల్ బైటెక్స్, ఫాగింగ్ పంచాయతీ కార్యదర్శులకు చెప్పి చేయించాలని సివీఆర్ సీజనల్ వ్యాధులు ఉంటే వెంటనే డాక్టర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. వీరితో డాక్టర్. రాజేష్,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐటెం నెం: 11
ఫొటో రైటప్: 11ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని వినతి
జైపూర్, నవంబర్04, ప్రభాతవార్త
సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నూతన సి.ఎం.ఓ.ఎ.ఐ కమిటీ సభ్యులు మంగళవారం ఈ.డి చిరంజీవి, జి.ఎం నరసింహారావు, (పిసిఎస్) అండ్ (ఓఅండ్ ఎం) జీ.ఎం మదన్మోహన్‌లను మర్యాద పూర్వకంగా కలిసి సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి చాలా సార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా అధికారుల సమస్యలను పరిష్కరించలేదని వాపోయారు. పీఆర్పీ బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జనగామ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్, అప్పారావు, కేవి శ్రీనివాస్, రమేష్, జాయింట్ సెక్రటరీ శ్యామల, మోబిన్, ఠాకూర్ మోహన్ సింగ్, శంకర్ పాల్గొన్నారు.

ఐటెం నెం: 12
ఫొటో రైటప్: 12ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
విద్యార్థులకు ప్లేట్లు, స్వీట్లు పంపిణీ
వేమనపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త
మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమురం రమేష్, సునీత దంపతుల కూతురు శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో గల విద్యార్థులకు ఎంఈఓ బొబ్బాల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్లేట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఐటెం నెం: 13
ఫొటో రైటప్: 13ఎంఎస్‌సిఎల్04
--------------------------------------------------
-------------
లారీ బైక్ ఢీ
ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు
జన్నారం, నవంబర్ 04, ప్రభాతవార్త
లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం

మండలంలోని సింగరాయపేట గ్రామానికి చెందిన గిరిజనుడు అడాయి మారుతి (25) కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. రోజు మాదిరిగా మంగళవారం రోజు ఉదయం జన్నారం మండల కేంద్రానికి చెందిన చుక్క గంగాధర్ అనే వ్యక్తి వద్దకు మేస్త్రీ పనికి వెళ్ళాడు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో మేస్త్రి చుక్క గంగాధర్‌ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తాళ్లపేట వైపు వెళ్తుండగా లక్షేటిపేట నుండి జన్నారం వైపు వస్తున్న ఏపి 39 యుక్యూ 6579 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ చింతగూడ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆడాయి మారుతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న మారుతి రోడ్డు ప్రక్కన ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. వెనక కూర్చున్న చుక్క గంగాధరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం లక్షేటిపేట ఆసుపత్రికి తరలించారు. అతివేగంతో, అజాగ్రత్తగా లారీ నడిపి తన కొడుకు మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ కెలారీ బల రామకృష్ణ పై మృతుడి తండ్రి అడాయి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

ఐటెం నెం: 01
ఫొటో రైటప్: మంచినీటి మోటార్‌ను ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు 01ఎడిబి04

--------------------------------------------------------------

మంచినీటిని వృధా చేయొద్దు
బిజెపి నాయకులు ప్రకాశ్
సారంగాపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
మంచినీటిని వృధా చేయకండా భవిష్యత్తు తరాలకోసం కాపాడుకోవాలని బిజెపి నాయకులు ప్రకాశ్ అన్నారు. మండలంలోని పొట్యా గ్రామస్తుల విజ్ఞాప్తి మేరకు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సహకారంతో మంగళవారం గ్రామంలో బోరు వేయించి, నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రకాశ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పొట్యా గ్రామంలో బోరు వేయించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవ్ల నాయక్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 02
ఫొటో రైటప్: ఐటీడీఏ ఇంచార్జ్ పీఓను సన్మానిస్తున్న నాయకులు 02ఎడిబి04

--------------------------------------------------------------

ఐటీడీఏ ఇంచార్జ్ పిఓకు సన్మానం
ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ఉట్నూర్ ఐటీడీఏ ఇంచార్జి పిఓగా బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ను మంగళవారం బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా శ్యామ్, క్రాంతికుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్త కుండా చూడాలని కోరారు. ఆయన వెంట కళాకారుడు పవార్ మోహన్ నాయక్, కుంరం భీమ్ మన్మడు సోనేరావు తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 03
ఫొటో రైటప్: ఏజెన్సీ వద్ద ఉచిత గ్యాస్ కోసం క్యూలో ఉన్న లబ్ధిదారులు 03ఎడిబి04

--------------------------------------------------------------

ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తుల వెల్లువ
ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింది దరఖాస్తుల ప్రారంభమయ్యాయి. దీంతో మంగళవారం ఉట్నూర్‌లోని భారత్ గ్యాస్ వద్ద లబ్ధిదారాలు పెద్ద సంఖ్యలో చేరుకొని దరఖాస్తులు సమర్పించారు. దీంతో గ్యాంస్ ఏజెన్సీ వద్ద దరఖాస్తుల దారులతో రద్దీగా మారింది. రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో ఏ ఒక్కరి పేరుమీద ఎక్కడ గ్యాస్ కనెక్షన్ లేని వారు ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింది ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఉట్నూర్ భారత్ గ్యాస్ యాజమాని లక్ష్మన్ తెలిపారు. రేషన్‌కార్డులోని మహిళా సభ్యుల ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సులతో పాటు ఐదు పాస్ ఫోటోలు జత చేసి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

ఐటెం నెం: 04
ఫొటో రైటప్: ప్రిన్సిపల్ ప్రతాప్ సింగ్ 04ఎడిబి04

--------------------------------------------------------------

11న బ్యాంక్ జాబ్స్‌కు ఇంటర్వ్యూలు
ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంపార్టికస్ ఆధ్వర్యంలో హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఆక్సిస్, సీఐటీఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకులలో ఉద్యోగాల కొరకు ఈ నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరోద్యుగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా డిగ్రీలో 50 శాతం మార్కులతో పూర్తి చేసి ఉండాలన్నారు. ఉదయం 10:00 గంటలకు ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9885762227,9321825562 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.

ఐటెం నెం: 05
ఫొటో రైటప్: సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ ఇంచార్జ్ పీవో యువరాజ్ మర్మాట్ 05ఎడిబి04

--------------------------------------------------------------

అర్హులైన ప్రతి గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందించాలి
ఐటీడీఏ ఇంచార్జ్ పీవో యువరాజ్ మర్మాట్
ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ఉట్నూర్ గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. ఉట్నూర్ సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యువరాజ్ మర్మాట్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిగా ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఉట్నూర్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న శాఖాధిపతులతో అధికారులతో మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి గిరిజనుడికి అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అర్హులకు అందే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించుటలో ముందుండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా ఇతర ఆదివాసి గిరిజన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని తెలిపారు. గిరిజనులలో విద్యావంతులను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన మెలకువలు అందించి అధిక దిగుబడి సాధించే విధంగా ప్రోత్సహించాలని, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో వివిధ రకాల ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రాజెక్ట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఐటెం నెం: 06
ఫొటో రైటప్: విద్యుత్ తీగలను మరంమత్తులు చేస్తున్న అధికారులు 06ఎడిబి04

--------------------------------------------------------------

విద్యుత్ సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి
ఉట్నూర్, నవంబర్ 04,ప్రభాతవార్త:
ప్రమాదకరమైన విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని డీఈ సుభాష్ తెలిపారు. మంగళవారం మండలంలోని లింగోజితండా ఎక్స్‌రోడ్డు న్యూ నలాంద పాఠశాల సమీపంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతుంటే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరంమత్తులు చేశారు. ఈ సందర్భంగా డీఈ సుభాష్ మాట్లాడుతూ విద్యుత్ సంబంధించిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయన వెంట ఏఈ పృథ్వీరాజ్, లైన్ మ్యాన్ వెంకటేష్‌లు ఉన్నారు. గమనించిన స్థానికులు సకాలంలో స్పందించిన అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.

ఐటెం నెం: 07
ఫొటో రైటప్: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘాల నాయకులు 07ఎడిబి04

--------------------------------------------------------------

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత
సారంగాపూర్, నవంబర్, 04ప్రభాతవార్త:
తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మానేజ్ మెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ 2వ రోజు కొనసాగింది. మండలంలోని ఏకలవ్య, పద్మావతి డిగ్రీ కళాశాలలు ఈ బంద్‌లో భాగంగా తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి కళాశాలలను ఆదుకోవాలని కోరుతూ కళాశాలల అధ్యాపక బృందం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ అహ్మద్ పాషా, శ్రీనివాస్‌లు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోవడం, కళాశాల నిర్వహణ ఖర్చులు భరించలేకపోవడం వంటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యాలు రమేష్, గణేష్, అధ్యాపకులు రాజేశ్వర్, సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 08
ఫొటో రైటప్: కార్యదర్శికి సన్మానిస్తున్న వీడీసీ సభ్యులు 08ఎడిబి04

--------------------------------------------------------------

కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు
మామడ, నవంబర్ 04, ప్రభాతవార్త:
మండలంలోని దిమ్మదుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్వితరెడ్డి గత 6 సంవత్సరాలుగా విదులు నిర్వహించి ఇటీవలే డిప్యూటేషన్ మీద బదిలీ కావడంతో వీడీసీ అద్వర్యంలో సన్మానించి వీడ్కోలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నూతన కార్యదర్శిగా దిమ్మదుర్తికు వచ్చిన గీతకు వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వారి సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి గీత మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ ప్రాసిడెంట్ నర్సయ్య, క్యాషియర్ మోహన్, మాజీ సర్పంచులు రత్నయ్య, పోషన్న, సురేందర్ గౌడ్, రమణగౌడ్, మహేందర్, శ్రీను, రమణ, గ్రామ ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 09
ఫొటో రైటప్: తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘాల నాయకులు 09ఎడిబి04

--------------------------------------------------------------

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఐక్య వేదిక ఉట్నూర్ మండల కన్వీనర్ సీతాపతి లింగగౌడ్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతాపతి లింగగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో చేసిన అన్ని హామీలు విద్యాపరంగా, ఉద్యోగాపరంగా, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాష్ట్రంలోని అన్ని నామినేట్ పోస్టులు, బోర్డుల్లో, సలహా మండలిలో అన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.
కార్యక్రమంలో బీసీ సంఘాల కో-కన్వీనర్‌లు కట్టా లక్ష్మణచారి, కందుకూరి రమేష్, దావులే బాలాజీ, సాడిగే రాజేశ్వర్, బింగి వెంకటేష్, కొండేరి రమేష్, బొడ్డు కిరణ్, తొగరి రఘు, గొల్లపెల్లి శ్రీనివాస్, మరికంటి మహేష్, గంట విజయ్, పాకాల గంగాధర్, మంగలి రాహుల్, చింతల రమణ, సిద్ధం నవీన్, పందరి భీమన్న, పొన్నం జగన్, సాధని సాయి, ఆరేపల్లి రాజన్న, షికారి శ్రీనివాస్, జాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 10
ఫొటో రైటప్: 10ఎడిబి04

--------------------------------------------------------------

అమ్మవారి సేవలో
సారంగాపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:
మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, వ్యాపారి సాధు రాంరెడ్డి అడెల్లి పోచమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో తనవంతుగా అమ్మవారికి ఏదైనా రూపంలో సేవ చేయాలని అనుకున్నాడు వెంటనే సారంగాపూర్‌లోని అడెల్లి ఆలయ తోరణాద్వారానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి సేవ చేసుకుంటే ఎనలేని భాగ్యం కలుగుతుందని, తల్లీ దయతో అందరూ సుఖ సంతోషలతో ఉండాలని కోరారు.

ఐటెం నెం: 11
ఫొటో రైటప్: ఎంపీడీవోను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు 11ఎడిబి04

--------------------------------------------------------------

నూతన ఎంపీడీవోకు సన్మానం
సిరికొండ, నవంబర్ 04, ప్రభాతవార్త:
సిరికొండ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ రియాజ్ ఉల్లాకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని హామి ఇచ్చారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐటెం నెం: 12
ఫొటో రైటప్: కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిల్డర్స్ 12ఎడిబి04

--------------------------------------------------------------

బిల్లులు మంజూరు చేయకుంటే పనులు చేయలేం
కలెక్టర్ కు బిల్డర్స్ అసోసియేషన్ నేతల వినతి
ఆదిలాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్త:
ప్రభుత్వ శాఖల్లో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు ఏండ్లుగా పేరుకుపోతున్నాయని బిల్లులు మంజూరు చేయకుంటే పనులు చేయలేమని బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్శి షాతో పాటు పంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. బిల్లులు రాకపోవడం మూలంగా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని మిగిలిన పనులు చేయలేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏం. రామారావు, నాయకులు గుట్ట నవీన్, ఎస్ కృష్ణారావు, గాజుల సదానంద్, లింగా రెడ్డి తదితరులు ఉన్నారు.

ఐటెం నెం: 13
ఫొటో రైటప్: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న కళాశాల యాజమాన్యం 13ఎడిబి04

--------------------------------------------------------------

పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చేయాలి
బోథ్, నవంబర్ 04, ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయలు విడుదల చేయాలని మంగళవారం వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్, అధ్యాపకులతో కలిసి మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ఇటు కళాశాల యాజమాన్యాలు అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫీజులు చెల్లించలేని నిస్సాయక స్థితిలో ఉన్న విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాయని బకాయలు ఆలస్యమైతే, వారందరు నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం: 14

ఫొటో రైటప్: 14ఎడిబి04

-----------------------------------------------------------------

సేవలతో ముందుకు సాగిపోవాలి

– మన ప్రాంతం మన అభివృద్ధి

– సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు శ్రీధర్‌రెడ్డి

బోథ్, నవంబర్ 04, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మంగళవారం బిఆర్ఎస్ యువ నేత పిప్పల్‌దారి మాజీ సర్పంచ్ బండారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే బోథ్ నుండి పొచ్చేర వరకు గల రోడ్డుపై ముళ్లపొదలను బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తొలగించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలతో ముందుకు సాగిపోవాలని కోరారు. భవిష్యత్‌లో సొసైటీతో కలిసి బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి ప్రయాణం చేయడానికి తాము సిద్ధమని తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులైన షేక్ అలీ, దాసరి పురుషోత్తం, అబ్దుల్ రావుఫ్, వెండి పృథ్వి, రమణ గౌడ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడి చల్మా ప్రవీణ్, రూప్‌చంద్, మాజీ ఉపసర్పంచ్ రవి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

## ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కాగజ్‌నగర్, నవంబర్ 4 ప్రభాతవార్త :**

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 33 మంది రోగులను వైద్యులు పరీక్షి ంచగా, వారిలో 17 మందికి కంటి శస్త్రచికిత్స అవసరం అని గుర్తించారు. వీరికి విడతల వారీగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిరంతరం నిర్వహించనున్నట్లు ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షులు, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. కంటి శుక్లాలు లేదా చూపు మందగించినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

**(మొదటిపేజీ తరువాయి)**

108.28 లక్షల 80 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం గుల్లకోటలో లక్షీ ్మ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దీపం.. దైవస్వరూపం..

**(మొదటిపేజీ తరువాయి)**

భగవంతుని పూజించేందుకు 16 విధాల ఉపచారాలను ఆచరించాలని హిందూ ధర్మశాస్త్రం సూచిస్తోంది. అందులో దీపాన్ని వెలిగించడమనే ఆచారం అనాదిగా వస్తోంది. ఇందుకోసం ఉపయో గించే వత్తుల్లో కూడా పలు రకాలున్నాయి. ఓం నమశ్శివాయ వత్తులు, పత్తి, అరటినార వత్తులు, ఎరుపు, పసుపు వంటి రంగుల్లోని వస్త్రాల పీలికలతో చేసిన వత్తులు, తెల్లజిల్లేడు వత్తులు.. ఇలా పలు విధాల వత్తులు వాడుకలో ఉన్నాయి. ఒక్కోవత్తులతో వెలిగిస్తే ఒక్కో రకమైన ఫలాలు పొందవచ్చని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రమిదలో ఎన్ని వత్తులు ఉంచాలనేందుకు, ఆ వత్తులు ఏ దిక్కున తిరిగి ఉంచాలనేందుకు కూడా పలురకాల విషయాలు ఉన్నాయి. దీపాన్ని వెలిగించేందుకు ఉపయోగించే నూనెల్లో కూడా రకాలు ఉన్నాయి. నువ్వుల నూనె, కొబ్బరి నూనె, మంచి నూనె, ఆముదం, పామాయిల్ వంటి వాటిని సాధారణంగా వినియోగిస్తారు. ఆవు నెయ్యితో దీపం వెలిగించడం అన్నింటటా శ్రేయస్కకరమని పూర్వీకులు చెబుతున్నారు. ఒక్కో దేవతామూర్తి ముందు దీపం వెలిగిస్తే ఒక్కోరకమైన ఫలితాలు ఉంటాయంటున్నారు. గణపతి, అమ్మవార్లు, విష్ణు, శివ, నవగ్రహాలకు దీపాలు వెలిగించడం ఆచారంగా వస్తోంది.

### దీప తోరణోత్సవం..

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని దీపతోరణోత్సవం అని పిలుస్తారు. దీపాలను తోర ణాల మాదిరిగా తీర్చి దేవతామూర్తులను ఉపాసించడం వల్ల దుష్టశక్తుల నాశనమవుతాయని విశ్వా సం. ప్రహరీలు, దేవతా విగ్రహాల ముందు, ఆల య ప్రాంగణాల్లో వివిధ ఆకారాల్లో, వరుసల్లో దీపా లు కొలువుదీరి ఆకట్టుకుంటాయి. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం దీపారాధనోత్స వానికి మహిళలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### దీపం.. ప్రాముఖ్యం..

భగవదారాధనలో పూర్వం నుంచి రకరకాల పదార్థాలతో తయారు చేసిన ప్రమిదలతో దీపాలను వెలిగించే ఆచారం ఉంది. ఒక్కో రకమైన ప్రమిదలో దీపం వెలిగిస్తే ఒక్కో రక మైన మంచి జరుగుతుందని ప్రచారంలో ఉంది. మట్టి ప్రమిదల్లో దీపం వెలిగిస్తే దైవానుగ్రహం కలుగుతుందని.. పింగాణి ప్రమిదల్లో వెలిగిస్తే ఆ ఇంటివారికి అలంకార వస్తువులు సమకూరు తాయని ఇత్తడి ప్రమిదలో దీపాలను వెలిగిస్తే ఆ ఇంట్లో దైవశక్తి అధికమవుతుందని.. కంచు ప్రమిద లో వెలిగిస్తే ఆయుష్షు పెరుగుతుందని.. నిమ్మ ప్రమిదలో దీపం వెలిగిస్తే అన్ని కార్యాల్లోనూ విజయం సిద్ధిస్తుందని.. అరటి దోనెలో వెలిగించి నీటిలో వదిలితే మానసిక సంతృప్తి, ధనరక్షణ కలుగుతుందని.. ఉసిరికాయల దీపం వెలిగిస్తే పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసంగా పెద్దలు చెబుతున్నారు.





## కాగజ్‌నగర్ అటవీప్రాంతంలో పులి సంచారం

**(మొదటిపేజీ తరువాయి)**

మేపాలని, రాత్రివేళల్లో అటవీ సరిహద్దుల్లో సంచరించరాదని హెచ్చరించారు. ప్రజలు భయపడవద్దని, అటవీశాఖ అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు. పులి కదలికలను పర్యవేక్షి ంచేందుకు సీసీటీవీ కెమెరాల ద్వారా కూడా పరిశీలన సాగుతోంది.ఈ ఘటనతో అంకుసాపూర్, గుండి, రేకులగూడ, గ్రామాల ప్రజల్లో భయం నెలకొంది. పశువులను బయటకు తీసుకెళ్లడంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పులి తిరుగాడుతున్న ప్రాంతంలో అటవీశాఖ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. పులి చలనాలపై స్పష్టమైన సమాచారం లభించిన తర్వాత ప్రజలకు మరిన్ని సూచనలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.



## ఎస్.జి.ఎఫ్. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**తాండూర్, నవంబర్ 4,ప్రభాతవార్త :**

హైదరాబాద్ లో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్.) రాష్ట్రస్థాయి పోటీలకు తాండూర్ మండలం అచ్చలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాంబమూర్తి తెలిపారు. ఆదిలాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి రెజ్లింగ్, కబడ్డీ అండర్ 17 పోటీలు జరిగాయన్నారు. రెజ్లింగ్ బాలికల విభాగంలో సిహెచ్ హర్షిత, బాలుర విభాగంలో ఆర్.హర్షిత్ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కబడ్డీ అండర్ 17 బాలుర విభాగంలో రాజ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగినది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఏఏపీసి చైర్మన్ చిలుకమ్మ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాలలలో పూర్తి సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కళాశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా అధ్యాపకులు పర్యవేక్షి ంచాలని, విద్యార్థుల గైర్హాజరుపై వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని, ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ముఖ గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరు తీసుకోవాలని, యు డైస్ యాప్ లో వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధ్యమిక విద్యాశాఖ అధికారి రాందాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి

**పెంచికల్‌పేట్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

బిసిలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో అవకాశం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లు 7 నెలలుగా కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉందని త్వరితగతిన పెండింగ్ లో ఉన్న 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ రక్షణతో అమల్లోకి తీసుకురావాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు సుంపుటం సాయి కిరణ్ అన్నారు. మంగళవారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల తిరుపతి, షేర్ అలీ, నితీష్, సందీప్ పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**నస్పూర్, నవంబర్ 04, ప్రభాతవార్త**



2025–26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంచనా 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరిగి 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 58 లక్షల 18 వేల 575 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం 31 లక్షల 35 వేల 243 గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, మిగతావి రవాణాలో ఉన్నాయని తెలిపారు. 6 వేల 409 టార్పాలిన్లు, 90 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, 447 తేమయంత్రాలు, 493 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 285 డయల్ కాలిపర్స్, 285 హస్క్ రిమూవర్స్, 48 మాన్యువల్ ప్యాడి క్లీనర్లు, 2 ప్యాడి డ్రైవర్లు మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట పూర్తి పక్వానికి వచ్చిన తర్వాత కోసినట్లయితే నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుందని, రైతులకు నష్టం ఉండదని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబోసి, శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులతో టోకెన్లు పొంది సకాలంలో ధాన్యం విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జి పి ఓ లు, క్లస్టర్ స్థాయిలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయిలో తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గస్థాయిలో మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి, బెల్లంపల్లి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, చెన్నూర్ నియోజకవర్గానికి ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను నియమించి కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలు అవకతవకలు జరిగినట్లయితే సంబంధిత కేంద్రాల నిర్వాహకులు, అధికారులు, రవాణా గుత్తేదారులు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా వారి నుండి నష్టాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నం. 1967, 1800 4250 0333లలో, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం.6303928682లో సంప్రదించవచ్చని తెలిపారు.



## కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీలను ప్రారంభించిన మందమర్రి జీఎం

**మందమర్రి, నవంబర్ 04, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (కల్చరల్) మందమర్రి వారి ఆధ్వర్యంలో మంగళవారం నుండి బుధవారం వరకు 2 రోజులు జరుగు కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీల కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బొగ్గు గనులలో పనిచేస్తున్న ఉద్యోగుల దృశ్య ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంది. అందులో భాగంగా వారి ఆరోగ్య విషయంలోనూ శరీర మానసిక ఉల్లాసం కొరకును ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. సింగరేణి ఏరియా లోని మణుగూరు నుండి గోలేటి ఏరియాల వరకు ఈ కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు మన మందమర్రి ఏరియాలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కళాకారులందరూ మీ మీ ప్రతిభ ప్రావీణ్యములను కనబరిచి బహుమతులను అందుకొని మీ ఏరియాలకు మంచి పేరు తేవాలని అలాగే గెలుపొందిన వారు కోల్ ఇండియాలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని మన సింగరేణి సంస్థకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, సింఎంఓఏ అధ్యక్షులు రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్ సీనియర్, పిఏ ఏరియాల క్రీడల సూపర్వైజర్లు డి.జాన్ వెస్లీ, సి.హెచ్ అశోక్, ఎం.నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్. రమేష్, మందమర్రి ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ మరియు అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, స్వీట్లు పంపిణీ

**వేమనపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమురం రమేష్, సునీత దంపతుల కూతురు శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో గల విద్యార్థులకు ఎంఈఓ బొబ్బాల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్లేట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



## భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, నవంబర్ 04, ప్రభాతవార్త**

రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈఓ శ్రీనివాస్‌తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారికేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాదారంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**తాండూర్, నవంబర్ 1, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని తాండూర్ మండలంలోని మాదారం టౌన్ షిప్ లో గల శ్రీకోదండ రామాలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు వేద పండితుడు, ఆలయ అర్చకుడు ముద్దు అవధూత శర్మ తెలిపారు. ఉదయం 11:00 గంటలకు శ్రీ సత్యనారాయణ వ్రతం ప్రారంభమవుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.




**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన హెచ్ఎం ఉపాధ్యాయులు**

## జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**తాండూర్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా టిసాట్, టీఎస్ జిహెచ్ఎంఏ ఆధ్వర్యం లో ఉపన్యాస, వ్యాసరచన, ప్రతిభా పరీక్షా విభాగాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీలో తేజస్వి (జెడ్పీహెచ్ఎస్ తాండూర్), వ్యాసరచన పోటీలో ప్రియమణి (జెడ్పీహెచ్ఎస్ తాండూర్), ప్రతిభా పరీక్షా పోటీలో సాయి కుమార్ (జెడ్పీహెచ్ఎస్ రేచిని) ప్రథమ బహుమతులు సాధించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఈనెల 7న మంచిర్యాలలో జరగనున్న జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రదీప్, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయం ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల, ఎల్కంటి గ్రామాలలో యాప్ ఇన్స్పెక్షన్

**- ఎంపిఓ బాపు రావు**

**జైపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త**

మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మంగళవారం మండలంలోని టేకుమట్ల, ఎల్కంటి గ్రామ పంచాయతీలను సందర్శించి యాప్ ఇన్స్పెక్షన్ నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే సమయంలో గ్రామ పంచాయతీ ట్రాక్టరుకు గన్ని సంచులను వేర్వేరుగా అమర్చి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. కంపోస్టు షెడ్ వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈనెల 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిష్టర్లు మెయింటెన్ చేయాలని, వాటిని అప్డేట్ చేసి ఉంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ వెంటనే రెన్యువల్ చేయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు వెంటనే రిప్లై సమర్పించి పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న ఫైనాన్షియల్ నాన్ ఫైనాన్షియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రతీ రోజు ఉదయం విధులకు హాజరై 9:00 లోపు పి.ఎస్ యాప్ లో అటెండెన్స్ డీఎస్ఆర్ నమోదు చేయాలన్నారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు వెంటనే ఇన్సూరెన్స్ పాలసీ చేయించి ఆ సమాచారమును తెలియజేయాలని సూచించారు. పర్యటనలో ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్యాంక్ లింకేజీ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:

జిల్లాలో బ్యాంకు లింకేజీ ప్రక్రియను శత శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం సమావేశం మందిరంలో సెర్ప్ పిఎం సుధాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ నిధి రుణ లక్ష్యాన్ని సాధించాలని, రుణాల రికవరీ ప్రక్రియను డిసెంబర్ మాసంలోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద కోళ్ల పెంపకం, డైరీ ఫారం ఏర్పాటు, చేపల పెంపకం, సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటు, క్యాంటీన్ నిర్వహణలతో వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని, స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి వారికి రుణ సదుపాయాన్ని కల్పించి అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, ఆర్థికంగా వెనుకబడిన సంఘ సభ్యులకు 50 వేల వరకు మండల సమాఖ్య నుండి రుణాలు అందించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం కొరకు డిపిఎంలు, ఎపిఎంలు, సిసి లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్లు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీడీఏ ఇంచార్జ్ పిఓకు సన్మానం

ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:

ఉట్నూర్ ఐటీడీఏ ఇంచార్జి పిఓగా బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ను మంగళవారం బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు బాబా శ్యామ్, క్రాంతికుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్త కుండా చూడాలని కోరారు. ఆయన వెంట కళాకారుడు పవార్ మోహన్ నాయక్, కుంరం భీమ్ మన్మడు సోనేరావు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని వినతి

జైపూర్, నవంబర్04, ప్రభాతవార్త

సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నూతన సి.ఎం.ఓ.ఎ.ఐ కమిటీ సభ్యులు మంగళవారం ఈ.డి చిరంజీవి, జి.ఎం నరసింహారావు, (పిసిఎస్) అండ్ (ఓఅండ్ ఎం) జీ.ఎం మదన్మోహన్‌లను మర్యాద పూర్వకంగా కలిసి సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యానికి చాలా సార్లు వినతి పత్రాలు సమర్పించిన కూడా అధికారుల సమస్యలను పరిష్కరించలేదని వాపోయారు. పీఆర్పీ బకాయిలను ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జనగామ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్, అప్పారావు, కేవి శ్రీనివాస్, రమేష్, జాయింట్ సెక్రటరీ శ్యామల, మోబిన్, ఠాకూర్ మోహన్ సింగ్, శంకర్ పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీ

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

జన్నారం, ప్రభాతవార్త



లారీ బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగరాయపేట గ్రామానికి చెందిన గిరిజనుడు అడాయి మారుతి (25) కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు. రోజు మాదిరిగా మంగళవారం రోజు ఉదయం జన్నారం మండల కేంద్రానికి చెందిన చుక్క గంగాధర్ అనే వ్యక్తి వద్దకు మేస్త్రీ పనికి వెళ్ళాడు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో మేస్త్రి చుక్క గంగాధర్‌ను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తాళ్లపేట వైపు వెళ్తుండగా లక్షేటిపేట నుండి జన్నారం వైపు వస్తున్న ఏపి 39 యుక్యూ 6579 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ చింతగూడ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆడాయి మారుతి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న మారుతి రోడ్డు ప్రక్కన ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. వెనక కూర్చున్న చుక్క గంగాధరికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం లక్షేటిపేట ఆసుపత్రికి తరలించారు. అతివేగంతో, అజాగ్రత్తగా లారీ నడిపి తన కొడుకు మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ కెలారీ బల రామకృష్ణ పై మృతుడి తండ్రి అడాయి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు.

## మంచినీటిని వృథా చేయొద్దు

**- బిజెపి నాయకులు ప్రకాశ్**

సారంగాపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:



మంచినీటిని వృథా చేయకండా భవిష్యత్తు తరాలకోసం కాపాడుకోవాలని బిజెపి నాయకులు ప్రకాశ్ అన్నారు. మండలంలోని పొట్య గ్రామస్తుల విజ్ఞాప్తి మేరకు నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సహకారంతో మంగళవారం గ్రామంలో బోరు వేయించి, నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రకాశ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పొట్య గ్రామంలో బోరు వేయించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవ్ల నాయక్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలి

వేమనపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త

గ్రామాలను స్వచ్ఛందంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఎంపిడివో కుమారస్వామి అన్నారు. మండలంలోని కేతనపల్లి, ముల్కలపేట గ్రామపంచాయతీలను మంగళవారం సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వివరాలు, మధ్యాహ్నం భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నర్సరీ సందర్శించి త్వరితగతిన పనులను చేపట్టి సీడ్ డబ్లింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో స్వచ్ఛమైన త్రాగు నీటిని సరఫరా చేయాలని సూచించారు. అనంతరం వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. వారితో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి డ్రైడే నిర్వహించాలని గ్రామాల్లో దోమలు ఉన్నట్లయితే యాంటీ లార్వెల్ బైటెక్స్, ఫాగింగ్ పంచాయతీ కార్యదర్శులకు చెప్పి చేయించాలని సివిఆర్ సీజనల్ వ్యాధులు ఉంటే వెంటనే డాక్టర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. వీరితో డాక్టర్. రాజేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## సబ్సిడి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వర్**

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త :

ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం రోజున కాగజ్‌నగర్ సొసైటీ నందు 50 సబ్సిడీ పైన పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వర్ సమక్షంలో వ్యవసాయ అధికారి రామకృష్ణ వరి విత్తనాలు రైతులకి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సాగు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ శాఖ వారినీ సంప్రదించాలని అన్నారు. ఆలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను ఉపయోగించుకొని మంచి దిగుబడి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సృజన, సీఈఓ సతీష్, ముక్తార్, రైతులు పాల్గొన్నారు

## ప్రైవేట్ కళాశాలల నిరవధిక బంద్ కు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి**

ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:

జిల్లా లో చేపట్టనున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ కు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక జనకపూర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ.8800 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ రాకపోవడంతో చదువు పూర్తయినటువంటి విద్యార్థులు సర్టిఫికెట్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాల యజమాన్యాలు మరొకసారి నిరవధిక బంద్ ప్రకటించినటువంటి పరిస్థితుల్లో పెండింగ్లో ఉన్న బకాయిలన్నీ చెల్లించాలని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాలయాపన మానుకుని వెంటనే నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, నాయకులు జాడి వంశీ, షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, జగజంపుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తుల వెల్లువ

**ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింది దరఖాస్తుల ప్రారంభమయ్యాయి. దీంతో మంగళవారం ఉట్నూర్‌లోని భారత్ గ్యాస్ వద్ద లబ్ధిదారాలు పెద్ద సంఖ్యలో చేరుకొని దరఖాస్తులు సమర్పించారు. దీంతో గ్యాస్ ఏజెన్సీ వద్ద దరఖాస్తుల దారులతో రద్దీగా మారింది. రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో ఏ ఒక్కరి పేరుమీద ఎక్కడ గ్యాస్ కనెక్షన్ లేని వారు ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింది ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఉట్నూర్ భారత్ గ్యాస్ యాజమాని లక్ష్మన్ తెలిపారు. రేషన్‌కార్డులోని మహిళా సభ్యుల ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్సులతో పాటు ఐదు పాస్ ఫోటోలు జత చేసి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.



## కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు

**మామడ, నవంబర్ 04, ప్రభాతవార్త:**

మండలంలోని దిమ్మదుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్వితరెడ్డి గత 6 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే డిప్యూటేషన్ మీద బదిలీ కావడంతో వీడీసీ అధ్వర్యంలో సన్మానించి వీడ్కోలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నూతన కార్యదర్శిగా దిమ్మదుర్తికు వచ్చిన గీతకు వీడీసీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వారి సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి గీత మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ ప్రెసిడెంట్ నర్సయ్య, క్యాషియర్ మోహన్, మాజీ సర్పంచులు రత్నయ్య, పోషన్న, సురేందర్ గౌడ్, రమణగౌడ్, మహేందర్, శ్రీను, రమణ, గ్రామ ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:**

ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఐక్య వేదిక ఉట్నూర్ మండల కన్వీనర్ సీతాపతి లింగగౌడ్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతాపతి లింగగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో చేసిన అన్ని హామీలు విద్యాపరంగా, ఉద్యోగాపరంగా, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, బోర్డుల్లో, సహకార మండలిలో అన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల కో-కన్వీనర్‌లు కట్టా లక్ష్మణాచారి, కందుకూరి రమేష్, దావులే బాలాజీ, సాధిగే రాజేశ్వర్, బింగి వెంకటేష్, కొండేరి రమేష్, బొద్దు కిరణ్, తొగరి రఘు, గొల్లపెల్లి శ్రీనివాస్, మరికంటి మహేష్, గంట విజయ్, పాకాల గంగాధర్, మంగలి రాహుల్, చింతల రమణ, సిద్ధం నవీన్, పందరి భీమన్న, పొన్నం జగన్, సాధని సాయి, ఆరెపల్లి రాజన్న, శికారి శ్రీనివాస్, జాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ పౌరుడి బాధ్యత

### రోడ్డు భద్రతపై వార్డు కమిటీ ఏర్పాటు, అవగాహన సదస్సు నిర్వహించిన బెల్లంపల్లి పోలీసులు



**బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని పట్టణ సిఐ కే. శ్రీనివాసరావు రోడ్డు భద్రతపై వార్డ్ కమిటీ ఏర్పాటు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యత, దీనిని నివారించడానికి ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని క్రింది సూచనలు, సలహాలు అందజేశారు. వాహనదారుడు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని, అది క్షమించరాని నేరం అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలన్నారు.త్రిబుల్ రైడింగ్ కూడా రోడ్డు ప్రమాదాలకు కారణం అని సూచిస్తూ వాహనదారుడు ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన కాగితాలను కలిగి ఉండాలని మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ వాటిలో ఎక్కువగా యువత అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, మత్తు పదార్థాలను సేవించి రోడ్డు ప్రమాదాల కారణమవుతున్నారని వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడకూడదని, అలా చేయడంవల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు పాఠశాల వద్ద, ఆస్పత్రిలో వద్ద మరియు జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో హారన్ ను ఉపయోగిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. రోడ్డు మలుపుల వద్ద, జంక్షన్ల వద్ద స్పీడ్ తగ్గించుకొని వెళ్లాలన్నారు. పోలీసు వారు వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేది రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని దీనిని ప్రజలు అర్థం చేసుకొని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. తదుపరి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రసంగిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. వాహనదారులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానివల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని మరియు కుటుంబాలు రోడ్డున పడి అనాథలు కావకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు వారికి సహకరిస్తూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కే శ్రీనివాసరావు స్వయంగా రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ యొక్క కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, వన్ టౌన్ సిఐ కె. శ్రీనివాస రావు, పోలీసు సిబ్బంది మరియు బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు మరియు ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు, ప్రజలు, యువకులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**వాంకిడి,నవంబర్ 4, ప్రభాతవార్త**

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండలం జైత్పూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జైత్పూర్ గ్రామం మొదటి విడత ఇందిరమ్మ మోడల్ గ్రామంగా ఎంపికైందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసి ఇండ్ల ప్రారంభానికి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము చివరి దశలో ఉండడం సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు కుటుంబ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షి ంచి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎల్లాపటార్ తారుమట్టి రోడ్డుకి కొత్త ఊపిరి

### - రెహమాన్ ఫౌండేషన్ చొరవతో మరమ్మత్తు పనులు

**లింగాపూర్, నవంబర్ 4,ప్రభాతవార్త:**

మండలంలోని రాము నాయక్ తండా నుండి ఎల్లాపటార్ వరకు ఉన్న తారుమట్టి రహదారి పాడైపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ ప్రజల కోరిక మేరకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సొంత డబ్బులతో రహదారి మరమ్మత్తు పనులు చేయించారు. వర్షాల వల్ల రహదారి దెబ్బతిని ప్రజలు బడులు, ఆసుపత్రులు, మార్కెట్‌లకు వెళ్లడానికే కష్టంగా మారింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ మాట్లాడుతూ సామాజిక సేవ అనేది నాకు కొత్తది కాదు, అది మా దేహంలో కలిసిపోయిన ఒక సామాజిక లక్షణమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఏదైనా మంచి పని చేస్తే, అదే నిజమైన సేవగా అనిపిస్తుందన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, తమ వంతు బాధ్యతగా పరిష్కరించడమే ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. సామాజిక సేవే తన ధ్యేయం అని నమ్మి ముందుకు సాగుతున్న షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ గారికి ఎల్లాపటార్ ప్రజల హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ మహమ్మద్ రఫీ, జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఫిరోజ్, కల్వలే విట్టల్, చప్పే మారుతి, గోర్గె శివాజీ, చప్పే లక్ష్మణ్, రాథోడ్ అంకుస్, పవార్ శేఖర్ ఉన్నారు.



# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:**



రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 26 సీజన్ కోసం పత్తి కొనుగోలుకు జిన్నింగ్ మిల్లుల యజమానులు, సి.సి.ఐ, మార్కెటింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్ లో 3.30 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేయడం జరిగిందని, 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర రూ. 8110 నిర్ణయించడం జరిగిందని, జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా సి సి ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సకాలంలో కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా మొబైల్ యాప్ వినియోగంపై వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధకారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిన్నింగ్ మిల్లులలో తనిఖీలు నిర్వహించి రక్షణ పరమైన ఏర్పాట్లను పరిశీలించాలని, మిల్లు నిర్వాహకులకు తగు సూచనలు చేయాలని తెలిపారు. రవాణా శాఖ అధికారులు రైతులు పత్తి విక్రయించేందుకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలని, మిల్లులలో పనిచేసే కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, మార్కెటింగ్ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, రవాణా శాఖ అధికారి రామ్ చందర్, సి సి ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 11న బ్యాంక్ జాబ్స్‌కు ఇంటర్వ్యూలు

**ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:**



ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంపార్టికస్ ఆధ్వర్యంలో హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ, ఆక్సిస్, సీఐటీఐ, కోటాక్ మహీంద్రా బ్యాంకులలో ఉద్యోగాల కొరకు ఈ నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రతాప్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరోద్యుగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏదైనా డిగ్రీలో 50 శాతం మార్కులతో పూర్తి చేసి ఉండాలన్నారు. ఉదయం 10:00 గంటలకు ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కొసం 9885762227,9321825562 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి

**ఉట్నూర్, నవంబర్ 04,ప్రభాతవార్త:**



ప్రమాదకరమైన విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని డీఈ సుభాష్ తెలిపారు. మంగళవారం మండలంలోని లింగోజితండా ఎక్స్ రోడ్డు న్యూ నలాంద పాఠశాల సమీపంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతుంటే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరమత్తులు చేశారు. ఈ సందర్భంగా డీఈ సుభాష్ మాట్లాడుతూ విద్యుత్ సంబంధించిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయన వెంట ఏఈ పృథ్వీరాజ్, లైన్ మ్యాన్ వెంకటేష్‌లు ఉన్నారు. గమనించిన స్థానికులు సకాలంలో స్పందించిన అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.

## పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చేయాలి

**బోథ్, నవంబర్ 04, ప్రభాతవార్త:**



పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయలు విడుదల చేయాలని మంగళవారం వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ ఎల్కూచి రాజశేఖర్, అధ్యాపకులతో కలిసి మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా నిధులు విడుదల కాకపోవడంతో ఇటు కళాశాల యాజమాన్యాలు అటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫీజులు చెల్లించలేని నిస్సాయక స్థితిలో ఉన్న విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నాయని బకాయలు ఆలస్యమైతే, వారందరు నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గ్రామ సంకీర్తన

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో గ్రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీపావళి పండుగ అనంతరం కార్తీక మాసం ప్రారంభం రోజు నుండి మహిళలు ప్రతీ రోజు గ్రామంలో పలు వీధుల్లో అఖండ హారతులతో భజనలు చేస్తూ, శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం 15 రోజుల పాటు కొనసాగనున్నట్లు భక్తులు తెలిపారు. గ్రామ సంకీర్తన కార్యక్రమం మూడు సంవత్సరాలుగా చేపడుతున్నామని గురువారం ముగుస్తుందని అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ వ్రతం అనంతరం అన్నదానం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. వైకుంఠ చతుర్ధతి సందర్భంగా హనుమాన్ మంగళవారం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలి

**మందమర్రి, నవంబర్ 04, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ స్థానిక మందమర్రి పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమములో భాగంగా వెంకటేశ్వర ఆలయ పరిసరాలలో సుమారు 130 పూల మొక్కలను సింగరేణి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, డీ.జీ.ఎం ఈ ఎం దూప్ సింగ్, డీజీఎం ఎఫ్ అండ్ ఏఆర్ వి ఎస్ ఆర్ కె. ప్రసాద్, సివిల్ ఎస్.ఈ రాము, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, పర్యావరణాధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, సివిల్ ఎస్.ఈ రాము, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ప్రవీణ్ సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## తోరణాద్వారానికి రంగులు

**సారంగాపూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, వ్యాపారి సాధు రాంరెడ్డి అడెల్లి పోచమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో తనవంతుగా అమ్మవారికి ఏదైనా రూపంలో సేవ చేయాలని అనుకున్నాడు వెంటనే సారంగాపూర్‌లోని అడెల్లి ఆలయ తోరణాద్వారానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి సేవ చేసుకుంటే ఎనలేని భాగ్యం కలుగుతుందని, తల్లీ దయతో అందరూ సుఖ సంతోషలతో ఉండాలని కోరారు.



## నూతన ఎంపీడీవోకు సన్మానం

**సిరికొండ, నవంబర్ 04, ప్రభాతవార్త:**

సిరికొండ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ రియాజ్ ఉల్లాకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని హామి ఇచ్చారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజనులకు సంక్షేమ ఫలాలు అందించాలి

## - ఐటీడీఏ ఇంచార్జ్ పీవో యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:**



ఉట్నూర్ గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. ఉట్నూర్ సబ్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యువరాజ్ మర్మాట్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిగా ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఉట్నూర్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న శాఖాధిపతులతో అధికారులతో మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి గిరిజనుడికి అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అర్హులకు అందే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించుటలో ముందుండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా ఇతర ఆదివాసి గిరిజన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గిరిజనులలో విద్యావంతులను అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో అవసరమైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన మెలకువలు అందించి అధిక దిగుబడి సాధించే విధంగా ప్రోత్సహించాలని, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో వివిధ రకాల ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రాజెక్ట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## రోగులకు, విద్యార్థులకు పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ

కెరమెరి, నవంబర్ 4, ప్రభాతవార్త:

సాకడ(శ్యాంరావు గూడ) గ్రామ వాస్తవ్యులు, గ్రామ పెద్దలు కీర్తిశేషులు పెందోర్ శ్యాంరావు పటేల్ 3వ వర్ధంతి సందర్బంగా మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు, సాకడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, ఫ్రూటీ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కెరమెరి ఎస్సై మధుకర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనియమన్నారు. యువత సమాజ సేవా చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకులు పెందోర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ ఎంపీటీసీ ఇఫ్తేకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, సీఐటియు కన్వీనర్ కుటికెల ఆనందరావు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్, సేవా సమితి సభ్యులు కుంరం దేవేందర్, కుంరం దిందర్, రాంచందర్, ప్రకాష్ వాసకే, ముజ్జు, రాందాష్, గాయక్వాడ్ రాజేష్, ప్రభాస్, తుకారాం తదితరులు ఉన్నారు.



## సేవలతో ముందుకు సాగిపోవాలి

### - సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు శ్రీధర్‌రెడ్డి

బోథ్, నవంబర్ 04, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మంగళవారం బిఆర్ఎస్ యువ నేత పిప్పల్‌దారి మాజీ సర్పంచ్ బండారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే బోథ్ నుండి పొచ్చేర వరకు గల రోడ్డుపై ముళ్లపొదలను బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తొలగించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలతో ముందుకు సాగిపోవాలని కోరారు. భవిష్యత్‌లో సొసైటీతో కలిసి బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం కలిసి ప్రయాణం చేయడానికి తాము సిద్ధమని తెలిపారు. అనంతరం సొసైటీ సభ్యులైన షేక్ అలీ, దాసరి పురుషోత్తం, అబ్దుల్ రావుఫ్, వెండి పృథ్వి, రమణ గౌడ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడి చల్మా ప్రవీణ్, రూప్‌చంద్, మాజీ ఉపసర్పంచ్ రవి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు మంజూరు చేయకుంటే పనులు చేయలేం

### - కలెక్టర్‌కు బిల్డర్స్ అసోసియేషన్ నేతల వినతి

ఆదిలాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్త:



ప్రభుత్వ శాఖల్లో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు ఏండ్లుగా పేరుకుపోతున్నాయని బిల్లులు మంజూరు చేయకుంటే పనులు చేయలేమని బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్శి షాతో పాటు పంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. బిల్లులు రాకపోవడం మూలంగా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని మిగిలిన పనులు చేయలేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏం. రామారావు, నాయకులు గుట్ట నవీన్, ఎస్ కృష్ణారావు, గాజుల సదానంద్, లింగా రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ అండ..

### - ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి

ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:



వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స చేయించుకొన్న పేదలకు ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించి 26 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తోందని, అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందాల పోటీలకు ఎంపికైన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు

బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ నుంచి అండర్ 19 ఎస్జిఎఫ్ పరుగు పందాల పోటీలకు రాష్ట్రస్థాయి 8 మంది విద్యార్థులు ఎంపీకవడం పట్ల ప్రిన్సిపాల్ ఆకిడి విజయ్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో పథకాలు సాధించి క్రీడా భవిష్యత్తును ఎంచుకోవాలని అదేవిధంగా సిఓఈ లో చదువుతోపాటు ఆటలలో జాతీయ అంతర్జాతీయ పథకాలు సాధించాలన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులు బి. వినయ్, ఎం. హర్షిత్, సిహెచ్. అరవింద్, బీ. రాకేష్, రాజేష్, ఆర్. మణికంఠ, ఐ నిత్యానంద్, ప్రణవ్ మీరందరూ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఉమ్మడి అదిలాబాద్ ఎస్ జి ఎఫ్ అండర్ 19 కార్యదర్శి డి. బాబు రావు విద్యార్థులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్ సాధించాలని సూచించారు. డిఐఈఓ అంజయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తన్నీరు గోపి, సీనియర్ ఉపాధ్యాయులు కొండల రావు, దశరథం, ఎన్ఎస్ వర్మ, ఆకుదారి రాజేష్, శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు అల్లూరి వామన్ ముచ్చకుర్తి, రాజశేఖర్ పాల్గొని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెల్లంపల్లి కొత్త బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి

### - ఏంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్

బెల్లంపల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త

బెల్లంపల్లి ఎంసీపీఐయు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంసిపియు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి కాంటవరకు రోడ్డు వెడల్పు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేయడం జరుగుతుందని బస్టాండ్ వచ్చే ప్రజలు, నీటి సౌకర్యం లేక, మూత్రశాలలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని, అదేవిధంగా బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు లేక, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరడం జరిగింది. కొత్త బస్టాండ్ లోని పలు సమస్యలు తీర్చనిలేని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మౌన పోరాట దీక్షని విజయవంతం చేయండి

ఆసిఫాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:



42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకునేందుకు చేపడుతున్న మౌన పోరాట దీక్షని విజయవంతం చేయాలని జిల్లా బీసీ జేఏసీ ఛైర్మన్ రూపునార్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 6న జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మోన పోరాట దీక్ష నిర్వహిస్తామన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు నిర్వీరమముగా పోరాటం సాగిస్తామని, మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో రిజర్వేషన్ సాధించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ యువజన సంఘం అసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

సారంగాపూర్, నవంబర్, 04ప్రభాతవార్త:



తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మానేజ్ మెంట్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ 2వ రోజు కొనసాగింది. మండలంలోని ఏకలవ్య, పద్మావతి డిగ్రీ కళాశాలలు ఈ బంద్‌లో భాగంగా తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి కళాశాలలను ఆదుకోవాలని కోరుతూ కళాశాలల అధ్యాపక బృందం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ అహ్మద్ పాషా, శ్రీనివాస్‌లు మాట్లాడుతు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సిబ్బందికి జీతాలు చెల్లించలేకపోవడం, కళాశాల నిర్వహణ ఖర్చులు భరించలేకపోవడం వంటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యాలు రమేష్, గణేష్, అధ్యాపకులు రాజేశ్వర్, సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పిహెచ్‌ఎస్ పెట్రోల్ పంపు పాఠశాలలో మండల స్థాయి పోటీలు

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త :



జడ్‌పిహెచ్‌ఎస్ పెట్రోల్ పంపులో మంగళవారంన టీ సాట్, తెలంగాణ గెజిటెడ్ హెచ్ఎం ఫోరంల ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలో మొదటి స్థానంలో ఇక్రా ఫాతిమా జడ్పిహెచ్ఎస్ పెట్రోల్ పంప్, క్విజ్ పోటీలో మొదటి స్థానం షెండే అక్షర జడ్పిహెచ్ఎస్ చింతగూడ టీం, ఉపన్యాస పోటీలో మొదటి స్థానంలో గుగులావత్ అర్జున్ జడ్పిహెచ్ఎస్ పెట్రోల్ పంప్ విజేతలుగా నిలిచారు. పోటీల్లో గెలుపొందిన విజేతలు ఈనెల 10 న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు పిజిహెచ్ఎం ఫోరం పర్శ చంద్రశేఖర్, తాటి రవీందర్, ఆర్.బి ఉర్దూ హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం రోజా రమణిల ఆధ్వర్యంలో జరిగాయి. తిరుపతయ్య, రాజేశం నిర్వహణకు బాధ్యత వహించగా అనీస్ అహ్మద్ సుధారాణి షహనా సుల్తానా కిషన్ రావు తదితరులు న్యాయ నిర్ణేతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.